ఎంఎస్ఎంఈ వెండర్ డెవలప్‌మెంట్

హైదరాబాద్, డిసెంబర్ 28 (నమస్తే తెలంగాణ): ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ అండ్ ఫెసిలిటేషన్ ఆఫీస్(ఎంఎస్ఎంఈ-డీఎఫ్‌ఓ), ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్(ఎఫ్ఈటీఎస్ఐఏ) సంయుక్తంగా హైదరాబాద్‌లో 'వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను ఏర్పాటుచేశారు. చిన్న పరిశ్రమలకు మార్కెట్ సౌకర్యం కల్పించే ఉద్దేశంతో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి బీఈఎల్, ఐవోసీఎల్, బీడీఎల్, టీఎస్ఆర్టీసీ, ఈసీఐఎల్, ఎన్ఎస్ఐసీ, సీఐటీడీ, ఎన్ఎండీసీ, సిడ్బీ, యూకో తదితర ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు పాల్గొని తమకు అవసరమైన ఉత్పత్తులను ప్రదర్శించాయి. ఎంఎస్ఎంఈలకు చెందిన 150 మంది ప్రతినిధులు పాల్గొని ఆయా సంస్థల అవసరాలు, వారికి అవసరమైన వస్తువుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్న పరిశ్రమలకు అందిస్తున్న రాయితీల గురించి వివిధ బ్యాంకుల ప్రతినిధులు వివరించారు.

వస్తు, సేవల పన్ను
అధికారులకు ఊరట
డిమాండ్ నోటీసుల జారీకున్న గడువు మరోమారు పెంపు

న్యూఢిల్లీ, డిసెంబర్ 28: డిమాండ్ నోటీసులు జారీ చేసేందుకు వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) అధికారులకు మరింత సమయం చిక్కింది. 2018-19, 2019-20 ఆర్థిక సంవత్సరాలకుగాను వార్షిక రిటర్నుల్లో ఉన్న వ్యత్యాసాలకు సంబంధించి డిమాండ్ నోటీసులు జారీ చేసేందుకున్న గడువుల్ని కేంద్ర ప్రభుత్వం మరోమారు పొడిగించింది. 2018-19కిగాను డిమాండ్ నోటీసుల జారీకి డెడ్‌లైన్‌ను వచ్చే ఏడాది ఏప్రిల్ 30 వరకు, 2019-20కిగాను ఆగస్టు 31దాకా పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకున్నది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. కాగా, ఇంతకుముందు మార్చి 31, జూన్ 30గా ఉన్నాయి. అంతకుముందు ఇవి ఈ నెల 31, వచ్చే ఏడాది మార్చి 31 ఉండేవి. ఇక ఐసీఐసీఐ బ్యాంక్, కొటక్ మహీంద్రా బ్యాంక్‌కు జీఎస్టీ డిమాండ్ నోటీసులు అందాయి. జీఎస్టీ షార్ట్ పేమెంట్‌కుగాను ఐసీఐసీఐపై రూ.26.8 కోట్ల నోటీసు వచ్చిం ది.

నాన్-స్టాప్ సెన్సెక్స్
మరో 370 పాయింట్లు జంప్

ముంబై, డిసెంబర్ 28: అంతర్జాతీయ ట్రెండ్ సానుకూలత, దేశీయ ఆర్థిక ఫండమెంటల్స్ బలపడుతున్న సంకేతాలతో భారత స్టాక్ మార్కెట్ రికార్డుల పరంపర కొనసాగతున్నది. వరుసగా ఐదో రోజూ బలమైన ర్యాలీ జరిగింది. డిసెంబర్ డెరివేటివ్ సిరీస్‌కు గురువారం ముగింపు రోజైనప్పటికీ, స్టాక్ సూచీలు ఏ మాత్రం ఒడిదుడుకులకు లోనుకాకుండా సరికొత్త రికార్డుస్థాయిల్ని నెలకొల్పాయి. బీఎస్ఈ సెన్సెక్స్ మరో 372పాయింట్లు జతచేసి 72,410 పాయింట్ల వద్ద ముగిసింది. ఇదేబాటలో ఎన్ఎస్ఈ నిఫ్టీ 21,700, 21,800 పాయింట్లస్థాయిల్ని మొదటిసారిగా దాటిసింది. 124 పాయింట్ల లాభంతో 21,778 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడేలో ఈ సూచి 21,801 పాయింట్ల వద్ద కొత్త రికార్డును సృష్టించింది. ఐదు ట్రేడింగ్ రోజుల్లో సెన్సెక్స్ 1,904 పాయింట్లు, నిఫ్టీ 628 పాయింట్ల చొప్పున లాభపడ్డాయి. ప్రపంచ మార్కెట్లో ముడి చమురు ధర 78 డాలర్లస్థాయికి తగ్గడంతో పాటు అంతర్జాతీయ సానుకూల సంకేతాలతో ఇన్వెస్టర్లు కొనుగోళ్లు జరిపారని విశ్లేషకులు చెప్పారు. డిసెంబర్ డెరివేటివ్ కాంట్రాక్టుల్ని జనవరికి రోలోవర్ చేసే సందర్భంలో ఇన్వెస్టర్లు బుల్లిష్ బెట్స్ తీసుకున్నట్టు కన్పిస్తున్నదని, ఈ నేపథ్యంలో కొత్త ఏడాదిలో సైతం అప్‌ట్రెండ్ కొనసాగవచ్చని

మహతా ఈక్విటీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ తాప్సే చెప్పారు. ద్రవ్యోల్బణంపై ఆందోళన తగ్గడం, అమెరికా ఫెడ్ తొందర్లోనే వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాల కారణంగా భారత్ ఆర్థిక వ్యవస్థ ఊపందుకుంటుదని ఇన్వెస్టర్లు విశ్వసిస్తున్నారని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఈక్విటీ ర్యాలీలో వెనుకబడ్డ చైనా, హాంకాంగ్ సూచీలు గురువారం భారీగా పెరిగాయి. చైనా షాంఘై ఇండెక్స్, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ ఇండెక్స్‌లు 2.7 శాతం వరకూ ర్యాలీ చేశాయి. కొరియా కోస్పి ఇండెక్స్ 1.7 శాతం జంప్‌చేసింది.

ఎం అండ్ ఎం టాప్

సెన్సెక్స్ షేర్లలో అన్నింటికంటే అధికంగా మహీంద్రా అండ్ మహీంద్రా 2.81 శాతం పెరిగింది. ఎన్టీపీసీ, పవర్‌గ్రిడ్, నెస్లే, టాటా మోటార్స్, ఐటీసీ, భారతి ఎయిర్‌టెల్, కొటక్ మహీంద్రా బ్యాంక్‌లు 1-2.5 శాతం మధ్య ర్యాలీ జరిపాయి. మరోవైపు ఎల్ అండ్ టీ, విప్రో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఏషియన్ పెయింట్స్ స్వల్పంగా నష్టపోయాయి. బ్లూచిప్స్‌తో పాటు మిడ్, స్మాల్‌క్యాప్ షేర్లకు సైతం పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.66 శాతం బీఎస్ఈ స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0. 23 శాతం చొప్పున పెరిగాయి.వివిధ రంగాల సూచీల్లో అధికంగా ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్స్ 2.45 శాతం ఎగిసింది. ఎనర్జీ ఇండెక్స్ 2.18 శాతం మెటల్ ఇండెక్స్ 1.6 శాతం చొప్పున ర్యాలీ చేశాయి. ఎఫ్ఎంసీజీ సూచి 1.24 శాతం, రియల్టీ ఇండెక్స్ 0.97 శాతం, పవర్ ఇండెక్స్ 0.95 శాతం మేర పెరిగాయి. ఇండస్ట్రియల్, ఐటీ సూచీలు నష్టపోయాయి.

రూ.12.80 లక్షల కోట్లు

వరుసగా ఐదు ట్రేడింగ్ రోజుల్లో జరిగిన మార్కెట్ ర్యాలీతో ఇన్వెస్టర్ల సంపద భారీగా రూ.12.80లక్షల కోట్ల మేర పెరిగింది. బీఎస్ఈలో లిస్టయిన మొత్తం కంపెనీల మార్కెట్ విలువ గత గురువారం నుంచి ఈ బుధవారం వరకూ రూ.12,80,599 కోట్లు పెరిగి ఆల్‌టైమ్ రికార్డుస్థాయి రూ.3,63,00,558 కోట్లకు చేరింది.

హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో ఐఐఎల్ ఏర్పాటు చేయతలపెట్టిన వ్యాక్సిన్ యూనిట్ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన ఉన్నతాధికారులు.

జినోమ్ వ్యాలీలో
ఐఐఎల్ వ్యాక్సిన్
శంకుస్థాపన చేసిన కంపెనీ ఉన్నతాధికారులు

ప్రపంచస్థాయి వ్యాక్సిన్ తయారీగా ఐఐఎల్‌ను తీర్చిదిద్దే ఉద్దేశంలో భాగంగా హైదరాబాద్‌లో నూతన వ్యాక్సిన్ కేంద్రానికి శంకుస్థాపన చేశాం.
- మీనేశ్ షా, ఎన్‌డీడీబీ చైర్మన్

హైదరాబాద్, డిసెంబర్ 28: దేశంలో అతిపెద్ద బయోటెక్నాలజీ కంపెనీల్లో ఒకటైన ఇండియన్ ఇమ్యూనలాజికల్స్ లిమిటెడ్(ఐఐఎల్) హైదరాబాద్‌లోని జినోమ్ వ్యాలీలో ఏర్పాటు చేయతలపెట్టిన వ్యాక్సిన్ యూనిట్‌కు శంకుస్థాపన చేసింది. సిద్దిపేట జిల్లాలోని కర్కపట్ల బయోటెక్ పార్క్‌లో రూ.700 కోట్లతో ఏర్పాటు చేయతలపెట్టిన ఈ యూనిట్‌తో 750 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్(టీఎస్ఐఐసీ) కేటాయించిన భూమిలోనే గురువారం శంకుస్థాపన చేసినట్టు కంపెనీ ఉన్నతాధికారులు తెలిపారు. ఈ యూనిట్‌లో ఏడాదికి 150 మిలియన్ల డోస్‌ల ఎఫ్ఎండీ వ్యాక్సిన్లతోపాటు 150 మిలియన్ డోసుల ఎఫ్ఎండీ+హెచ్ఎస్ వ్యాక్సిన్లు ఉత్పత్తి కానున్నాయి. నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్(ఎన్‌డీడీబీ) సబ్సిడరీ సంస్థయైన ఇండియన్ ఇమ్యూనలాజికల్స్ లిమిటెడ్... జంతు, మానవ టీకాలను తయారు చేసి, వీటిని ప్రపంచవ్యాప్తంగా 60 దేశాలకు ఎగుమతి చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వానికి ఎఫ్ఎండీ వ్యాక్సిన్ల సరఫరాలో అతిపెద్ద సంస్థ మాదేనని ఐఐఎల్ మేనేజింగ్ డైరెక్టర్ కే ఆనంద్ కుమార్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ ఏడాది కూడా 40 శాతం వృద్ధి సాధించే అవకాశం ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

డీజిల్ కార్ల దూకుడు
కొనుగోలుదారులను ఆకట్టుకుంటున్న టాప్ 5 మాడళ్లు ఇవే

న్యూఢిల్లీ, డిసెంబర్ 28: దేశవ్యాప్తంగా పెట్రోల్ కార్ల కంటే డీజిల్ కార్లకు డిమాండ్ అధికంగానే ఉన్నది. ఇంధన ధరల మధ్య వ్యత్యాసం అధికంగా ఉండటంతోపాటు మైలేజీ అధికంగా ఇస్తుండటంతో వీటిని కొనుగోలు చేయడానికి కస్టమర్లు ఎగబడుతున్నారు. ముఖ్యంగా ఈ పండుగ సీజన్‌లో పెట్రోల్ వాహనాలతోపాటు డీజిల్ మాడళ్లు కూడా అధికంగా ఉన్నాయని దేశీయ ఆటో మొబైల్ తయారీదారుల సంఘం తాజాగా వెల్లడించింది. దేశీయంగా అత్యధికంగా అమ్ముడైన మాడళ్లు ఇవే..

టాటా అల్ట్రోజ్:
- 1.5 లీటర్ల రివోటార్క్ ఇంజిన్‌తో తయారైన ఈ మాడల్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్
- సామర్థ్యం, పనితీరు, భద్రత ఫీచర్లకు అధిక ప్రాధాన్యతతో ఈ మాడల్‌ను తీర్చిదిద్దింది.
- ఈ రకం ప్రారంభ ధర రూ.8.79 లక్షలు

కియా సోనెట్ హెచ్‌టీఎక్స్:
- కాంపాక్ట్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన సోనెట్ హెచ్‌టీఎక్స్ ప్రారంభ ధర 13.05 లక్షలు
- టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, స్మార్ట్ ఫోన్ కనెక్టివిటీ, స్టీరింగ్ వీల్, ఎల్ఈడీ లైటింగ్, పలు ఎయిర్‌బ్యాగ్‌లు, ఏబీఎస్, రియర్ పార్కింగ్ సెన్సార్ వంటి ఫీచర్స్ ఉన్నాయి.

ఎంజీ హెక్టార్:
- మధ్యస్థాయి ఎస్‌యూవీ ఎంజీ హెక్టార్ ప్రారంభ ధర రూ.18.28 లక్షలు
- 14 అంగుళాల టచ్‌స్క్రీన్ సిస్టమ్, ఐస్మార్ట్ టెక్నాలజీ ఫీచర్స్‌తో రూపొందించింది.
- ఆటో టర్న్ ఇండికేటర్ కలిగిన ఈ మాడల్‌లో భద్రత, సౌకర్యవంతం, స్టైలిష్, అడ్వాన్స్ టెక్నాలజీతో తీర్చిదిద్దింది.

మహీంద్రా మరాజో:
- మల్టీ-పర్పస్ వాహనమైన మరాజో ప్రారంభ ధర రూ.14.12 లక్షలు.
- ఎనిమిది మంది కూర్చోవడానికి వీలుండే విధంగా డిజైన్ చేసిన ఈ కారును 1.5 లీటర్ల డీజిల్ ఇంజిన్‌తో తయారు చేసింది.
- ఆరు-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, ముందుభాగంలో రెండు ఎయిర్‌బ్యాగ్‌లు, ఏబీఎస్, టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ వంటి ఫీచర్స్ ఉన్నాయి.

టయోటా ఫార్చ్యూనర్:
- రూ.35.93 లక్షల ప్రారంభ ధరతో ఈ మాడల్ లభించనున్నది.
- భద్రత టెక్నాలజీ, యాంటీలాక్ బ్రేకింగ్ సిస్టమ్‌తో తీర్చిదిద్దింది.

బల్క్ డిపాజిట్లపై ఆధారపడకండి
ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్ స్వామినాథన్

ముంబై, డిసెంబర్ 28: బ్యాంకులు బల్క్ డిపాజిట్లపై ఆధారపడకుండా ఉండాలని రిజర్వు బ్యాంక్ డిప్యూటీ గవర్నర్ స్వామినాథన్ జే సూచించారు. అధిక కాలపరిమితి, డిపాజిట్లపై వడ్డీరేట్లు పెరుగుతుండటంతో బ్యాంకుల లాభాల మార్జిన్లపై ప్రతికూల ప్రభావం చూపనున్నదని ఆయన పేర్కొన్నారు. బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ ఏర్పాటు చేసిన బ్యాంకింగ్ అండ్ ఎకానమీ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో డిపాజిట్లపై వడ్డీరేట్లు భారీగా పెరుగుతున్నప్పటికీ, మరోవైపు రుణాలపై వడ్డీరేట్లు తగ్గుతుండటం ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. తక్కువ మార్జిన్లు బ్యాంకుల లాభాలను మింగివేయవచ్చునన్నారు.

తగ్గిన బ్యాంక్‌ల మొండి బకాయిలు

ఈ ఏడాది సెప్టెంబర్ చివరినాటికి బ్యాంకుల మొండి బకాయిలు రికార్డు స్థాయికి తగ్గాయి. సెప్టెంబర్ 2023 నాటికి బ్యాంకుల ఎన్‌పీఏల నిష్పత్తి 0.8 శాతానికి పడిపోయినట్లు రిజర్వు బ్యాంక్ పేర్కొంది.

ఆజాద్ ఇంజినీరింగ్
షేరు అదుర్స్

న్యూఢిల్లీ, డిసెంబర్ 28: ఆజాద్ ఇంజినీరింగ్ లిమిటెడ్ లిస్టింగ్ రోజే అదరగొట్టింది. ఇష్యూ ధర కంటే 29 శాతం అధికంగా ముగిసింది. రూ.710 ధరతో ప్రవేశించిన షేరు ఇంట్రాడేలో 38.83 శాతం వరకు పెరిగింది. చివర్లో రూ.677.10 వద్ద ముగిసింది. ఇష్యూ ధర రూ.524 కంటే ఇది 29 శాతం అధికం. అటు ఎన్ఎస్ఈలోనూ 37.40 శాతం లాభపడిన షేరు చివరకు 28.48 శాతం అందుకొని రూ. 673.25 వద్ద స్థిరపడింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.4,002 కోట్లుగా నమోదైంది. బీఎస్ఈలో 7.80 లక్షల కంపెనీ షేర్లు చేతులు మారగా.. అటు ఎన్ఎస్ఈలో 1.51 కోట్ల షేర్లలో ట్రేడింగ్ జరిగింది. ఆజాద్ ఇంజినీరింగ్ ఐపీవోకి పెట్టుబడిదారుల నుంచి విశేష స్పందన రావడంతో 80.60 రెట్ల అధిక బిడ్డింగ్‌లు వచ్చాయి. ఈ ఐపీవోల్లో భాగంగా తాజా షేర్లను జారీ చేయడంతో రూ.240 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో మరో రూ.500 కోట్లు సమీకరించింది.

టార్గెట్.. వరల్డ్ టాప్ టెన్
రిలయన్స్‌పై ముకేశ్ అంబానీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 28: ఆయిల్ రిఫైనింగ్, టెలికమ్యూనికేషన్, రిటైల్ తదితర విభాగాల్లో దిగ్గజంగా ఎదిగినంత మాత్రాన తమ రిలయన్స్ ఇండస్ట్రీస్ గ్రూప్ సంతృప్తిచెందబోదని, ప్రపంచంలో టాప్ టెన్ వాణిజ్యసంస్థల్లో ఒకటిగా వృద్ధిచెందుతుందని బిలియనీర్ పారిశ్రామికవేత్త ముకేశ్ అంబానీ విశ్వాసం వ్యక్తం చేశారు. రిలయన్స్ వ్యవస్థాపకుడు ధీరూబాయ్ అంబానీ జన్మదినమైన రిలయన్స్ ఫ్యామిలీ డే సందర్భంగా సంస్థ ఉద్యోగులను ఉద్దేశించి ముకేశ్ మాట్లాడుతూ డిజిటల్ డాటా ప్లాట్‌ఫామ్స్, ఏఐ అడాప్షన్‌లో గ్లోబల్ లీడర్స్ సరసన చేరాలని ప్రస్తుతం రిలయన్స్ లక్ష్యంగా నిర్ణయించుకున్నదని చెప్పారు. 'ఈ కాలంలోదేశీయ, అంతర్జాతీయ వాణిజ్య వాతావరణం శరవేగంగా మారిపోతున్నది. సాధించినదానితోనే సంతృప్తిపడిపోతే సరిపోదు. ఇలా రిలయన్స్ గతంలో ఎప్పుడూ లేదు. భవిష్యత్తులోనూ ఉండదు' అంటూ అంబానీ కుండబద్దలు కొట్టారు.

మరిన్ని శిఖరాల్ని చేరతాం

'ఎంతో ఎత్తయిన లక్ష్యాల్ని చేరే ధైర్యాన్ని చూపించాం. కొత్త రికార్డులు సృష్టించడానికి మరింత ఎత్తుకు ఎగిరే సామర్థ్యం ఉంది..ఇలాగే రిలయన్స్ భారీ వృద్ధిని సాధించింది' అని రిలయన్స్ చైర్మన్ చెప్పారు. ప్రపంచంలో మూడవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ పరుగులు తీస్తున్న నేపథ్యంలో రిలయన్స్ ముందు అపారమైన వృద్ధి అవకాశాలు ఉన్నాయన్నారు. 'ప్రపంచంలో టాప్ టెన్ వాణిజ్య దిగ్గజాల్లో ఒకటిగా ఎదిగే సత్తా రిలయన్స్‌కు ఉంది.. సాధిస్తుంది' అని అంబానీ ప్రకటించారు. లక్ష్య సాధన కోసం ఖాతాదారులకు ఎప్పుడూ గరిష్ఠ విలువను చేకూర్చడం పైనే దృష్టిపెట్టాలని సంస్థ ఉద్యోగులకు ఉద్బోధించారు. గతంలో ఎవరూ సృష్టించని ఉత్పత్తులు, సర్వీసుల్ని అభివృద్ధిచేయడానికి రానున్న సంవత్సరాల్లో మనం మరింత కష్టపడాలన్నారు. తన ముగ్గురు సంతానాన్ని ముకేశ్ ఉద్దేశిస్తూ రిలయన్స్ భవిష్యత్తు ఆకాశ్, ఈషా, అనంత్‌లు, వారి తరానికే చెందుతుందని చెప్పారు.

చిన్న టెక్స్‌టైల్ కంపెనీగా ప్రారంభమై...

ముంబైలో చిన్న టెక్స్‌టైల్ తయారీ యూనిట్‌తో ప్రస్థానం ప్రారంభించిన రిలయన్స్.. అటుతర్వాత సింథటిక్ టెక్స్‌టైల్స్‌కు అవసరమైన పెట్రోకెమికల్స్ రంగంలోకి అడుగుపెట్టింది. ఈ క్రమంలోనే ఆ రంగంలో దేశంలో అతిపెద్ద సంస్థగా ఎదిగింది. అటుపై పెట్రోకెమికల్స్ తయారీకి కావాల్సిన ఫీడ్‌స్టాక్‌ను అందించే దేశంలోనే అతిపెద్ద ఆయిల్ రిఫైనరీని నెలకొల్పి విజృంభించింది. తర్వాతి రోజుల్లో ప్రపంచంలోనే భారీ ఆయిల్ రిఫైనింగ్ కాంప్లెక్స్‌గా విస్తరించి సత్తా చాటింది. ఈ నేపథ్యంలోనే 2005లో రిటైల్ రంగంలోకి ప్రవేశించి, ప్రస్తుతం దేశంలో గ్రోసరీ స్టోర్స్, హైపర్ మార్కెట్స్, ఆన్‌లైన్ రిటైల్ దిగ్గజంగా వేళ్లనుకుంది. 2016లో దేశీయ టెలికం రంగంలో సంచలనం సృష్టిస్తూ జియోను ప్రారంభించి వేగంగా దేశం యాలు వ్యక్తమవుతుండటం విశేషం.
- దేశంలోని మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలోని ఆస్తులు పెరగడం వరుసగా ఇది 11వ ఏడాది. 2013 నుంచి ఏటా ఎంతో కొంత పెరుగుతూనే ఉన్నది.
- ఈ ఏడాది వృద్ధికి దోహదపడిన ఈక్విటీ పథకాల్లోకి వచ్చిన పెట్టుబడులు, ముఖ్యంగా కలిసొచ్చిన సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్లు (సిప్‌లు).
- ఈ ఏడాది స్మాల్‌క్యాప్ ఫండ్స్ నుంచి 37 శాతం, మిడ్‌క్యాప్ ఫండ్స్ నుంచి 32 శాతం, లార్జ్‌క్యాప్ ఫండ్స్ నుంచి 20 శాతం చొప్పున లాభాలను పంచిన ఎంఎఫ్ పెట్టుబడులు.
- మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ సంఘం (యాంఫీ) వివరాల ప్రకారం సిప్‌ల ద్వారా ఎంఎఫ్‌ల్లోకి వచ్చిన పెట్టుబడులు ఈ ఏడాది రూ.1.66 లక్షల కోట్లుగా ఉన్నాయి. నెలనెలా రూ.15,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయి.
- ఈ నవంబర్‌లో రూ.17,073 కోట్లను తాకిన సిప్ పెట్టుబడులు. 2020 నవంబర్‌లో రూ.7,302 కోట్లే.
- ఎంఎఫ్ ఇండస్ట్రీలోకి ఈ ఏడాదే వచ్చిన బజాజ్ ఫిన్‌సర్వ్, హెలియోస్, జెరోధా. మొత్తంగా 44 ఫండ్ హౌజ్‌లుండగా, 2,500లకుపైగా స్కీములున్నాయి.
- ఓల్డ్ బ్రిడ్జ్ క్యాపిటల్ సంస్థకు సైతం ఎంఎఫ్ కార్యకలాపాల కోసం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన సెబీ.

మ్యూచువల్ ఫండ్స్ ఆస్తులు (రూపాయల్లో)

ఏడాది	విలువ	సిప్ పెట్టుబడులు
2020	31 లక్షల కోట్లు	97వేల కోట్లు
2021	37.72 లక్షల కోట్లు	1.14 లక్షల కోట్లు
2022	40 లక్షల కోట్లు	1.5 లక్షల కోట్లు
2023	49 లక్షల కోట్లు	1.66 లక్షల కోట్లు

మురిపించిన మ్యూచువల్ ఫండ్స్
ఈ ఏడాది రూ.9 లక్షల కోట్లు పెరిగిన ఆస్తులు
నవంబర్ ఆఖరుకల్లా రూ.49 లక్షల కోట్లుగా పయూఎం

2023 బిజినెస్ రివ్యూ

న్యూఢిల్లీ, డిసెంబర్ 28: దేశీయ మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ ఈ ఏడాది మెప్పించింది. 2022లో నిరాశపర్చిన పరిశ్రమ.. 2023లో తిరిగి పుంజుకున్నది. ఈక్విటీలు, గోల్డ్, ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ ఈల్డ్స్ అంటూ అన్నింటా పెట్టిన పెట్టుబడులు గణనీయంగా ఎగిశాయి. ఈ క్రమంలోనే మ్యూచువల్ ఫండ్స్ (ఎంఎఫ్) నిర్వహణలోని ఆస్తులు (ఏయూఎం) ఈ ఒక్క ఏడాదే (జనవరి నుంచి నవంబర్ వరకు) ఏకంగా రూ.9 లక్షల కోట్లు (23 శాతం) పెరగడం గమనార్హం. గత ఏడాది మొత్తంగా పెరిగింది రూ.2.5 లక్షల కోట్లే (7 శాతం). కాగా, 2022 ఆఖరుకల్లా మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ ఏయూఎం రూ.40 లక్షల కోట్లుగా ఉండగా.. ఈ ఏడాది నవంబర్ చివరి నాటికి రూ.49 లక్షల కోట్లకు చేరింది. ఇది ఆల్‌టైమ్ హై కావడం విశేషం. 2021లో సుమారు 22 శాతం వృద్ధితో రూ.7 లక్షల కోట్ల ఆస్తులు పెరిగాయి. దీంతో గడిచిన మూడేండ్లలో మ్యూచువల్ ఫండ్స్ ఆధ్వర్యంలోని ఆస్తులు రూ.18 లక్షల కోట్లు ఎగబాకినట్టైంది. ఇదిలావుంటే వచ్చే నెల తొలి వారంలో ఈ నెల ఆస్తుల వివరాలూ రానున్నాయి. దీంతో ఎంఎఫ్ ఏయూఎం రూ.50 లక్షల కోట్ల మార్కును దాటవచ్చన్న అంచనాలు బలంగా వినిపిస్తున్నాయి.

మార్కెట్ ర్యాలీతో..

భారతీయ స్టాక్ మార్కెట్లు ఈ ఏడాది రికార్డు లాభాల్లో పరుగులు పెట్టాయి. మునుపెన్నడూ లేనివిధంగా అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్, ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీలు చారిత్రక స్థాయిల్లో కదలాడుతున్న విషయం తెలిసిందే. ఇందుకు తగ్గట్టుగానే ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టిన ఎంఎఫ్ అసెట్స్ కూడా పెరుగుతూపోయాయి. మదుపరులకు బీఎస్ఈ లార్జ్‌క్యాప్ 19 శాతం, మిడ్‌క్యాప్ 45 శాతం, స్మాల్‌క్యాప్ 47 శాతం చొప్పున రిటర్న్స్ ఇచ్చాయి. కాగా, స్థిరంగా ఉన్న వడ్డీరేట్లు, జోరుగా సాగుతున్న దేశ ఆర్థిక వ్యవస్థ విస్తరణ సైతం కలిసొచ్చాయని ఇండస్ట్రీ ఎక్స్‌పర్ట్స్ విశ్లేషిస్తున్నారు. సమీప భవిష్యత్తులోనూ ఇదే జోష్ ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతుండటం విశేషం.

రూ.450 పెరిగిన తులం ధర

వెండి రూ.79,100

64 వేల పైకి పసిడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 28: బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరువయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పెరగడంతో దేశీయంగా ధరలు అంతకంతకు పెరుగుతున్నాయి. ఇదే క్రమంలో ఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం బంగారం ధర మరో రూ.450 అందుకొని రూ.64,300 పలికింది. ఈ నెల 4 తర్వాత లోనే రికార్డు స్థాయికి ధరలు చేరు నంబర్‌వన్ కోవడం ఇది రెండో టెలికం ఆపరేట సారి కావడం ర్‌గా ఆవిర్భవిం విశేషం. చింది. ఇప్పుడు న్యూ డిసెం ఎనర్జీ రంగంలో గిగా-స్కేల్ ఫ్యాక్టరీలను నెలకొల్పుతున్నది. ఫైనాన్షియల్ సర్వీసుల రంగంలోకి సైతం అడుగుపెట్టింది.

బర్ 4న తులం బంగారం రూ.64,300 పలికిన విషయం తెలిసిందే. పసిడితోపాటు వెండి పరులు పెట్టింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి రూ.400 పెరిగి రూ.79,100 నుంచి రూ.79,500కి చేరుకున్నది. అలాగే ఇటు హైదరాబాద్‌లోనూ తులం బంగారం రూ.430 ఎగబాకింది. దీంతో 24 క్యారెట్ బంగారం రికార్డు స్థాయి రూ.64,250కి చేరుకున్నది. నగల తయారీలో వాడే 22 క్యారెట్ పసిడి సైతం రూ.400 అందుకొని రూ.58,900కి చేరుకున్నది. అలాగే కిలో వెండి రూ.300 పెరిగి రూ.81 వేలు పలికింది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,080 డాలర్లకు చేరుకోగా, వెండి 24.31 డాలర్లు పలికింది. కామెక్స్ స్పాట్ గోల్డ్ మూడు వారాల గరిష్ఠ స్థాయికి చేరుకున్నట్లు హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ వర్గాలు వెల్లడించాయి. అమెరికా నిరుద్యోగుల డాటా విడుదలకానుండటంతో పెట్టుబడిదారులు సురక్షితమైన బంగారం వైపు తమ పెట్టుబడులు మళ్లించినట్టు పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో పెరిగిన ఇండ్ల ధరలు
గతేడాదితో పోల్చితే చదరపు గజానికి 24 శాతం వృద్ధి

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 28 (నమస్తే తెలంగాణ) : హైదరాబాద్‌లో ఇండ్ల ధరలు అంతకంతకు పెరుగుతున్నాయి. గతేడాదితో పోలిస్తే ఈ సారి గజానికి 24 శాతం మేర పెరిగాయని ప్రముఖ రియల్టీ అధ్యయన సంస్థ అనరాక్ వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఉన్న మెట్రో నగరాల్లో రియల్ ఎస్టేట్ స్థితిగతులు, ఇండ్ల ధరలను ప్రామాణికంగా తీసుకొని నివేదికను రూపొందించింది. గతేడాది హైదరాబాద్‌లో 47,485 యూనిట్లు అమ్ముడవగా, ఈ ఏడాది మొత్తం 61,715 యూనిట్లు అమ్ముడైనట్లు తెలిపింది. గతేడాదితో పోలిస్తే 30 శాతం వృద్ధి నమోదైందని అనరాక్ పేర్కొంది. ప్రస్తుత నివేదికల ప్రకారం రియాల్టీ ట్రెండ్‌ను పర